
www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 241 | గురువారం | 30- 01 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## రోడ్డు నిర్మాణానికి ఆదేశాలు ఇవ్వండి



4

## ట్రిపుల్ తలాక్‌పై కేంద్రం స్పందన కోరిన సుప్రీంకోర్టు.. !




తొలిఅడుగు, న్యూఢిల్లీ : ట్రిపుల్ తలాక్ చట్టానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం విచారణ జరిపింది. ముస్లిం మహిళల వివాహ హక్కుల పరిరక్షణ చట్టాన్ని ఉల్లంఘించి.. తమ జీవిత భాగస్వామానికి ట్రిపుల్ తలాక్ ఇచ్చిన భర్తలపై దాఖలైన ఎఫ్ఐఆర్‌లు, చారిషీట్ల సంఖ్యపై సమాచారం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. చట్టం రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ

2


## ఒకేరోజు 6 కోట్లకుపైగా భక్తులు



తొలిఅడుగు, ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న మహా కుంభమేళా కు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. మౌని అమావాస్య ప్రభావంతో భక్తుల సంఖ్య ఇవాళ భారీగా పెరిగింది. బుధవారం ఒక్కరోజే సాయంత్రం నాలుగు గంటల వరకే ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమంలో అమృతస్నానాలు చేసిన భక్తుల సంఖ్య 6 కోట్లు దాటింది. దాంతో త్రివేణి సంగమంలోని ఘాట్‌లు అన్ని కిటకిటలాడుతున్నాయి. ఇవాళ మొత్తంగా కుంభమేళాకు వచ్చే భక్తుల సంఖ్య 8 కోట్లు దాటవచ్చునని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. అయితే మౌని అమావాస్య సందర్భంగా మహా కుంభమేళాకు భక్తుల తాకిడి భారీగా పెరగడంతో బుధవారం ఉదయం తీర్థరాజ్ సంగం తీరంలో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో 14 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు.

2

## దేశానికి ఓ చరిత్రాత్మక మైలురాయి



తొలిఅడుగు, అమరావతి : ఉమ్మడి నెల్లూరు జిల్లా శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ఇస్రో శాస్త్రవేత్తలు జీఎస్ఎల్‌వీ

2

## మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల




తొలిఅడుగు, అమరావతి : ఏపీలో మరో రెండు నెలల్లో ఖాళీ కానున్న

2

# ఇంటింటి సమగ్ర సర్వే సక్సెస్


- రెండు రోజుల్లో ముసాయిదా నివేదిక
- ఫిబ్రవరి 2న కేబినేట్ సబ్ కమిటీకి తుది నివేదిక
- దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ
- అధికారులు, ఉద్యోగులను అభినందించిన ముఖ్యమంత్రి



తొలిఅడుగు, హైదరాబాద్ : రాష్ట్రంలో విజయవంతంగా పూర్తయిన సమగ్ర కుల గణన పై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఇటీవల చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే దేశ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని ముఖ్యమంత్రి అన్నారు. జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వే పై ప్రశంసలు అందుతున్నాయని చెప్పారు. బుధవారం ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించిన అధికారులు, ఉద్యోగులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కుల గణన ప్రక్రియ సామాజిక

2

## కాంగ్రెస్ ఢిల్లీ శాసనసభ ఎన్నికల మేనిఫెస్టో విడుదల




తొలిఅడుగు, న్యూఢిల్లీ : ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు కొన్ని రోజులకు ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోను బుధవారం విడుదల చేసింది. రాజధానిలో అధికారంలోకి వచ్చినట్లయితే, కుల గణన నిర్వహిస్తామని, పూర్వాంచలీలకు ఒక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తామన కాంగ్రెస్ వాగ్దానం చేసింది. 2013లో ఆప్ చేతిలో అధికార చ్యుతి పొందిన కాంగ్రెస్ మహిళలకు నెలకు రూ. 2500 గ్రాంట్ ఇస్తామని, 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని, రూ. 500 ధరకు ఎల్‌పిజి సిలిండర్లు సమకూరుస్తామని కూడా వాగ్దానం చేసింది. పార్టీ గ్యారంటీల్లో రూ. 25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం, ఉచిత రేషన్ కిట్లు పంపిణీ కూడా ఉన్నాయి.మేనిఫెస్టోను 22 ప్రధాన

2

## అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించండి



తొలిఅడుగు, హైదరాబాద్ : రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కోసం, తద్వారా లబ్దిపొందడం కోసం విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సమాచార పౌర సంబంధాల ఎంప్లాయిస్ అసోసియేషన్ రూపొందించిన 2025 సంవత్సర నూతన

2

## జానీ మాస్టర్ సంచలన ట్వీట్



తొలిఅడుగు, హైదరాబాద్ : టాలీవుడ్ టాప్ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారారు.

2

## ఇస్రో వందో ప్రయోగం విజయవంతం



తొలిఅడుగు, శ్రీహరి కోట : ఇస్రో వందో ప్రయోగం విజయవంతమైంది. శ్రీహరి కోటలోని షార్ నుంచి జీఎస్ఎల్వీ రాకెట్-15 నింగిలోకి దూసుకెళ్లింది. ఈ రాకెట్ ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని రోదసిలోకి తీసుకెళ్లింది.భారత నావిగేషన్ వ్యవస్థ నావిక్ సిరీస్‌లోని ఈ రెండో ఉపగ్రహం కచ్చితమైన పొజిషన్, వేగం, టైమింగ్‌తో భారత ఉపఖండం అవతల 1500 కి.మీ పరిధి వరకు యూజర్లకు కచ్చితమైన

2

## తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర మరువలేనిది



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర మరువలేనిదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. గద్దర్‌పై బిజెపి ఎంపి బండి సంజయ విమర్శలను కోమటిరెడ్డి తప్పుబట్టారు. ఊరువాడా తిరిగి తెలంగాణ

2

## ట్రిపుల్ తలాక్‌పై కేంద్రం స్పందన కోరిన సుప్రీంకోర్టు.. !

మొదటిపేజీ తరువాయి

దాఖలైన 12 పిటిషన్లపై సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఆయా పిటిషన్లపై లిఖితపూర్వక వాదనలు దాఖలు చేయాలని కేంద్రంతో పాటు ఇతర పక్షాలను కోర్టు కోరింది. ముస్లిం మహిళల వివాహ హక్కుల పరిరక్షణ చట్టంలోని 2019లోని సెక్షన్లు 3, 4 కింద పెండింగ్‌లో ఉన్న మొత్తం ఎఫ్ఐఆర్, చార్జీషీట్ల సంఖ్యను కేంద్ర ప్రభుత్వం దాఖలు చేస్తుందని.. మిగతా పార్టీలు లిఖితపూర్వక వాదనలు సమర్పించాలని చెప్పింది. మార్చి 17న పిటిషన్లపై తుది విచారించనున్నట్లు బెంచ్ పేర్కొంది. 2019 జులై 30న దేశంలో ట్రిపుల్ తలాక్‌పై కేంద్రం చట్టం తెచ్చింది. చట్టం ప్రకారం తలాక్ ఇవ్వడం చట్టవిరుద్ధం. ట్రిపుల్ తలాక్ ఇస్తే భర్తకు మూడేళ్ల వరకు శిక్ష విధిస్తారు. 2019 తీసుకువచ్చిన చట్టం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ కేరళకు చెందిన జమియాతుల్ ఉలేమా పిటిషన్ దాఖలు చేసింది. ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పును సవాల్ చేశారు. సుప్రీంకోర్టు 2017 ఆగస్టు 22న ట్రిపుల్ తలాక్ రాజ్యాంగ విరుద్ధమంటూ చారిత్రాత్మక తీర్పును ఇచ్చిన విషయం తెలిసిందే. వివిధ మతాలకు చెందిన ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం 3-2 తేడాతో తీర్పును ఇచ్చింది. ఆరు నెలల్లోగా ట్రిపుల్ తలాకప్‌పై చట్టం చేయాలని ప్రభుత్వానికి

## ఒకేరోజు 6 కోట్లకుపైగా భక్తులు

మొదటిపేజీ తరువాయి

తీవ్ర గాయాలయ్యాయి. వారు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో భక్తులు రద్దీని తగ్గించేందుకు యూపీ సీఎం ఒక ప్రకటన చేశారు. మౌని అమావాస్య సందర్భంగా పుణ్య స్నానాలు చేసేందుకు భక్తులు త్రివేణి సంగమానికి తరలి రావాల్సిన అవసరం లేదని, వారివారి సమీప ఘాట్‌లలో స్నానాలు చేసినా సరిపోతుందని చెప్పారు. అయినా భక్తుల తాకిడి ఏ మాత్రం తగ్గలేదు. ప్రవాహంలా త్రివేణి సంగమానికి తరలి వస్తూనే ఉన్నారు. మౌని అమావాస్య నేపథ్యంలో పలువురు సాధువులు, యోగులు కూడా భారీ సంఖ్యలో అమృత స్నానాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా సాధువులు, యోగులపై యూపీ ప్రభుత్వం హెలికాప్టర్‌లతో ఆకాశం నుంచి పూలు చల్లించింది. కాగా, బుధవారం మధ్యాహ్నం 3 గంటల వరకే మహా కుంభమేళాకు విచ్చేసిన భక్తుల సంఖ్య 5.71 కోట్లు దాటిందని, అదేవిధంగా జనవరి 28 వరకు మొత్తం 16 రోజుల్లో కుంభమేళాకు హాజరైన భక్తుల సంఖ్య 19.94 కోట్లు దాటిందని ఉత్తరప్రదేశ్ సమాచార శాఖ తెలిపింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఈ నెల 13 నుంచి మహా కుంభమేళా ప్రారంభమైంది. ఫిబ్రవరి 26న ఈ మహా కుంభమేళా ముగియనుంది. ఈ మహా కుంభమేళా ముగిసేనాటికి భక్తుల సంఖ్య 50 కోట్లు దాటే అవకాశం ఉందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.

## దేశానికి ఓ చరిత్రాత్మక మైలురాయి

మొదటిపేజీ తరువాయి

రాకెట్ విజయవంతంగా ప్రయోగించడం పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్పందించారు. ఇస్రో వందో ప్రయోగం దేశానికి ఓ చరిత్రాత్మక మైలురాయిగా మిగిలిపోతుందని అభివర్ణించారు. వంద మిషన్లలో 90శాతం కంటే ఎక్కువ విజయవంతం కావడం పట్ల ఇస్రో శాస్త్రవేత్తలను, ఇంజినీర్లను అభినందనలు తెలిపారు. 15 రాకెట్ రెండవ లాంఛ్ ప్యాడ్ నుంచి నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకుపోయింది. ఇస్రో అభివృద్ధి చేసిన నావిగేషన్ ఉపగ్రహాన్ని రాకెట్ నింగిలోకి మోసుకెళ్లింది. భూమికి 36 వేల కి.మీ ఎత్తున జీటీవోఆర్బిట్‌లో ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనుంది. డాక్టర్ నారాయణన్ ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక మొదటి ప్రయోగం విజయవంతమైంది.


## మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల

రెండు పట్టభద్రులు, ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానాన్ని భర్తీ చేసేందుకు భారత ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఉభయగోదావరి జిల్లాలు, గుంటూరు, కృష్ణా నియోజకవర్గాల్లో రెండు పట్టభద్రుల స్థానాలకు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలోని ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం ఏపీలోని పట్టభద్రుల స్థానాలకు ఐలా వెంకటేశ్వరరావు, కెఎస్ లక్ష్మణరావు, టీచర్ ఎమ్మెల్సీగా పాకాలపాటి రఘువర్మ కొనసాగుతున్నారు. ఈ ముగ్గురి పదవీకాలం మార్చి 29తో ముగుస్తుంది. ఈ స్థానాలను , భర్తీ చేసేందుకు గాను ఎన్నికల షెడ్యూల్‌ను ఖరారు చేసింది. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ, 10వ తేదీన నామినేషన్లకు ఆఖరు గడువు, 11న పరిశీలన , 13న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంటుందని ఎన్నికల సంఘం ప్రకటించింది. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, మార్చి 3న కౌంటింగ్, ఫలితాల వెల్లడి ఉంటుందని స్పష్టం చేసింది.

## కాంగ్రెస్ ఢిల్లీ శాసనసభ ఎన్నికల మేనిఫెస్టో విడుదల

మొదటిపేజీ తరువాయి

దృష్టి రంగాలుగా విభజించడమైంది. ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ మేనిఫెస్టోను విడుదల చేశారు. కాంగ్రెస్ కమ్యూనికేషన్ల ఇన్‌చార్జి జైరామ్ రమేష్ ఆయన వెంట ఉన్నారు. విద్యాధిక నిరుద్యోగ యువతకు ఒక సంవత్సరానికి నెలకు రూ. 8500 ఆర్థిక సహాయాన్ని కూడా మేనిఫెస్టో వాగ్దానం చేస్తోంది. రూ. 5 ధరకు భోజనం సరఫరా చేసే 100 ఇందిరా క్యాంటీన్లను నగర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తామని కూడా పార్టీ ప్రతిపాదించింది. కాలుష్యం విషయంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని, ఆప్ నాయకత్వంలోని ఢిల్లీ ప్రభుత్వాన్ని జైరామ్ రమేష్ తూర్పారబట్టారు. సంక్షోభం పరిష్కారంలో అవి విఫలమయ్యాయని రమేష్ ఆరోపించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనున్నాయి. ఫలితాలను 8న ప్రకటిస్తారు.



## జానీ మాస్టర్ సంచలన ట్వీట్

మొదటిపేజీ తరువాయి

జూనియర్ కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల కేసులో అరెస్ట్.. బెయిల్‌పై బయటకొచ్చిన ఆయన.. తాజాగా సంచలన ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ ఇప్పుడు సెన్సేషనల్‌గా మారింది. సోషల్ మీడియాలో పోస్ట్ ఎవరిని ఉద్దేశించి చేశారు.. ఆయన అంతలా రియాక్ట్ అవడానికి కారణం ఏంటి ఈ కథనంలో తెలుసుకుందాం. అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొన్న జానీ మాస్టర్.. కొన్నాళ్లు జైలు జీవితం గడిపారు. ఆ తరువాత బెయిల్‌పై బయటకొచ్చారు. కానీ, ఈ వ్యవహారంతో జానీ మాస్టర్ స్టార్ డమ్ మొత్తం కొలాప్స్ అయిపోయింది. బాధిత యువతి 'మా' అసోసియేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడంతో.. 'మా' అసోసియేషన్ ఆయనపై చర్యలు తీసుకుంది. డ్యాన్స్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షుడిగా జానీ మాస్టర్‌ని తొలగించింది. ఆ తరువాత నేషనల్ అవార్డ్ సైతం వెనక్కి తీసుకున్నారు. అయితే, జానీ మాస్టర్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించిన క్రమంలో.. మా అసోసియేషన్ కొత్త అధ్యక్షుడి కోసం ఎన్నికలు నిర్వహించింది. ఈ ఎన్నికలపై జానీ మాస్టర్ కోర్టును ఆశ్రయించారు.

## తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర మరువలేనిది

మొదటిపేజీ తరువాయి

కోసం ఆయన పోరాడారని గుర్తు చేశారు. గద్దర్‌పై బండి విమర్శలు కరెక్ట్ కాదు అని దుయ్యబట్టారు. బుధవారం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ ఉన్నాడా? బండి సంజయ్ ఉన్నాడా? అని అడిగారు. ఊరూరు తిరిగి పాట లు పాడి ప్రజలను చైతన్యపరిచిన వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. ఆయన చనిపోతే ప్రధాని మోదీ కూడా నివాళులర్పించారని, కేంద్రమంత్రి హోదాలో బండి సంజయ్ అలాంటి వ్యాఖ్యలు చేయకూడదన్నారు. సామాన్యుల నుంచి ఆర్జీలు తీసుకుంటున్నామని, ప్రజలతో మంత్రుల ముఖాముఖి మంచి కార్యక్రమం అని ప్రశంసించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటు న్నామన్నారు. నల్లగొండలో బీఆర్ఎస్ మీటింగ్‌కు ప్రజల నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం తో అట్టర్ ఫ్లాప్ అయిందని విమర్శలు గుప్పించారు.

## ఇంటింటి సమగ్ర సర్వే సక్సెస్

మొదటిపేజీ తరువాయి

సాధికారతతో పాటు, భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బలహీన వర్గాలందరి అభ్యున్నతికి ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ కుల గణన సర్వేను చేపట్టి తమ చిత్తశుద్ధిని చాటుకుందని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ డెడికేటెడ్ కమిషన్ కు ఈ గణాంకాలు ఉపయోగపడుతాయని అన్నారు. సర్వే డేటా ఎంట్రీ పూర్తయిందని, ఒకటి రెండు రోజుల్లో ముసాయిదా నివేదికను సమర్పిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఫిబ్రవరి 2వ తేదీ లోగా కేబినెట్ సబ్ కమిటీ కి తుది నివేదికను అందజేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నవంబర్ 6వ తేదీన రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే 2024) మొదలైంది. అన్ని జిల్లాల్లో డిసెంబర్ మొదటి వారంలో సర్వే పూర్తయింది. ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఇంటింటి సర్వే మహా యజ్ఞంలో ఎన్యుమరేటర్లు, సూపర్? వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు దాదాపు లక్ష మందికిపైగా ఉద్యోగులు పాలుపంచుకున్నారు. రాష్ట్రంలోని దాదాపు 1.16 కోట్ల కుటుంబాలను సర్వేకు గుర్తించింది. ఎన్యుమరేటర్లను ఇంటింటికీ పంపించి వివరాలను సేకరించింది. దాదాపు 96 శాతానికి పైగా కుటుంబాల వివరాలను సర్వే బృందాలు విజయవంతంగా సేకరించాయి. వీటికి సంబంధించిన డేటా ఎంట్రీని పూర్తి చేశాయి. కొన్ని చోట్ల కుటుంబాలు సర్వేకు నిరాకరించటం, కొన్ని ఇండ్లకు తాళాలు ఉండటం, కొన్ని కుటుంబాలు అందుబాటులో లేకపోవటం తదితర కారణాలతో కొన్ని కుటుంబాలు సర్వేలో పాలుపంచుకోలేదని అధికారులు ఈ సందర్భంగా వివరించారు.

రికార్డు వేగంతో కుల గణన

అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే ఫిబ్రవరి 4వ తేదీన సీఎం నేతృత్వంలో భేటీ అయిన రాష్ట్ర మంత్రివర్గం ఇంటింటి సర్వే ద్వారా కుల గణన చేసేందుకు నిర్ణయం తీసుకుంది.

ఫిబ్రవరి 16వ తేదీన ఈ సర్వే చేపట్టేందుకు అసెంబ్లీలో ప్రభుత్వం తీర్మానం చేసింది.

సెప్టెంబర్ 12వ తేదీన ఇంటింటి సర్వే కుల గణన చేపట్టేందుకు అవసరమైన విధి విధానాలను ఖరారు చేసేందుకు ప్రభుత్వం కేబినేట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఆరుగురు మంత్రులతో ఏర్పాటయిన సబ్ కమిటీ వివిధ దఫాలుగా సమావేశమైంది. అక్టోబర్ 9వ తేదీన మంత్రి వర్గ ఉపసంఘం ఇచ్చిన సిఫారసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల గణన పేరిట సర్వే చేపట్టాలని, ప్రణాళిక విభాగాన్ని నోడల్ ఏజెన్సీగా నియమించారు.

అక్టోబర్ 10వ తేదీన ప్రణాళిక విభాగం సర్వేకు సంబంధించిన పూర్తి విధి విధానాలతో జీవో నెం.18 జారీ చేసింది.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించండి

క్యాలెండరును మంత్రి హైదరాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డైరెక్టర్, డి .యస్. జగన్, డిప్యూటీ డైరెక్టర్ మధుసూదన్, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

## ఇస్రో వందో ప్రయోగం విజయవంతం



మొదటిపేజీ తరువాయి

గమన సూచనలు (నావిగేషన్, ముఖ్యంగా నౌకాయానం) అందిస్తుంది. 50.9 మీటర్ల పొడవైన రాకెట్ జీఎస్ఎల్వీ-ఎఫ్12 మిషన్‌లో ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని గతేడాది మే 29 విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. నేడు నింగిలోకి దూసుకెళ్లిన 2,250 కిలోల బరువైన ఎన్‌వీఎస్-02 శాటిలైట్‌ను యూఆర్ శాటిలైట్ కేంద్రంలో రూపొందించి అభివృద్ధి పరిచారు. ఇందులో రేజింగ్ పేలోడ్‌కు అదనంగా ఎల్1, ఎల్5 నావిగేషన్ పేలోడ్లు ఉన్నాయి. ఈ ఉపగ్రహం అందించే నావిగేషన్ సమాచారాన్ని గగనతల, భూతల, జల మార్గాల్లో ఉపయోగించుకోవచ్చు. విమానాల నిర్వహణకు, మొబైల్స్‌లో స్థాన ఆధారిత సేవలకు, ఉపగ్రహాల కక్ష్య నిర్ధారణకు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత అప్లికేషన్లకు, ఈ ఉపగ్రహం నావిగేషన్‌ను వాడుకోవచ్చని ఇస్రో తెలిపింది.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

## శ్రీ రామలింగేశ్వర స్వామీ దేవస్థానం మౌని అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు



తొలిఅడుగు డెస్క్ : శ్రీ రామలింగేశ్వర స్వామీ దేవస్థానం లో ఈ రోజున మౌని అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగినవి.దేవాలయం కు ప్రజలు అందరు వచ్చి విశేష పూజల లో పాల్గొన్నారు అనంతరము భక్తులకు అన్న సమర్పణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమము లో దేవాలయ ఛైర్మెన్ పానుగంటి నర్సింహా చారి ,మాజీ ఎంపీటీసీ పానుగంటి శారద రమేష్ పాల్గొన్నారు.

## వేల్జాల్‌లో ఘనంగా ఊర్సు ఉత్సవాలు




తొలిఅడుగు, కల్వకుర్తి జనవరి 29 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వేల్జాల్ గ్రామంలో ఈ రోజు 35వ ఉర్సు ఉత్సవాలు ముస్లిం మత పెద్దలు దర్గా ముతవల్లి,అబ్దుల్ నయుమ్ అధ్వర్యంలో ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు అబ్దుల్ కలీమ్,అబ్దుల్ రహీమ్‌లతో పాటు ఊర్సు ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తలకొండపల్లి మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మాజీ జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ముజుబూర్ రెహమాన్ హాజరై ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు.అనంతరం ముస్లిం మత పెద్దలు మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్‌ను ముజుబూర్ రెహమాన్‌ను శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వహీద్ అల్లీ,ఫవదుర్ రహమాన్, ఫరుఖీ,ఖాజాబునోద్దీన్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ శ్రేణుల భరోసా

**- బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ 15,000/- వేల ఆర్థిక సహాయం**



తొలిఅడుగు, కల్వకుర్తి, జనవరి 29 : కడ్తాల మండల కేంద్రానికి చెందిన వరికుప్పల బాలయ్య కొద్ది రోజుల క్రితం మృతిచెందారు.. స్థానిక బీఆర్ఎస్ నేతలు వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ ఇతర నేతలతో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున వైస్ ఎంపీపీ 5,000 మరియు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(ఎల్ ఎన్ రెడ్డి) 5,000/- చొప్పున వారి కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ కార్యకర్త కేశని మహేష్ కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. బాధితుడిని ఆయన నివాసగృహంలో పరామర్శించి మెరుగైన వైద్య సేవల కోసం మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి 5,000/- ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ మరియు మండల పరిధిలో ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమున్నామని బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మూడ అశోక్,అమృతం పాండు దేరంగుల నాగార్జున, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పత్రికల ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టాలి -పురుషోత్తం నారగౌని

**- తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ జనగామ జిల్లా కమిటీ ఎన్నిక.**




తొలిఅడుగు,జనగామ, జనవరి 29 :రాష్ట్ర ఆవిర్భావం కోసం అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన చిన్న పత్రికలు ( స్థానిక పత్రికల ) సమస్యల పై ప్రభుత్వం వెంటనే స్పందించి గత ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టి రుణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు.

తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అధ్యకతన బుధవారం రోజున జిల్లా కేంద్రంలో జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడడం లోనూ అలాగే ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకురావడమే కాకుండా వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తున్న చిన్న పత్రికల పరిస్థితి చాలా దయనీయంగా ఉందన్నారు. గత ప్రభుత్వం ఎన్నో ప్రమాణాలు చేసినప్పటికీ ఒక్కటి అమలుకు నోచు కోలేదని వందలాది చిన్న పత్రికలు ఎమ్పనెల్మెంట్ లేక ప్రభుత్వ ప్రకటనలు రాకపోవడంతో ఆయా పత్రికల యాజమాన్యాలు దుర్భర పరిస్థితి ఎరుకొంటున్నాయని వీటి గురించి అన్ని విషయాలు స్పష్టంగా తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే వీటిని ఆదుకొని తెలంగాణ అస్తిత్వాన్ని నిలబెట్టాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే పట్టించుకుని, ఆర్థిక సహాయ ప్యాకేజీలను ప్రకటించాలని ఆయన కోరారు.

అలాగే తెలంగాణ మీడియా పాలిసినీ ప్రకటిండం, తెలంగాణ ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఇంకా, తెలంగాణ భూమి పుత్రులైన పాత్రికేయులకు మాత్రమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు తమ జీవితాన్ని పత్రికా రంగానికి అంకితం చేసి, ప్రజల గొంతుకగా నిలుస్తున్నారన్నారు . అలాగే జర్నలిస్టు స్కీమ్ లలో యూనియన్ల పాత్రను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టి. ఎస్. జె. యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న యూనియన్లు జర్నలిస్టు ల సంక్షేమం కోసం కాకుండా తమ వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితమయ్యాని అలా కాకుండా తాము ఒక ప్రత్యామ్నాయ జర్నలిస్టు ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చూట్టామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రావుల నరేష్ పాల్గొన్నారు

జనగామ జిల్లా కమిటీ : గౌరవ సలహాదారుడిగా చీల కిరణ్ కుమార్, గౌరవ అధ్యక్షుడిగా ఎం. శివకుమార్, జిల్లా అధ్యక్షుడిగా ఉప్పలంచి నరేందర్, ప్రధాన కార్యదర్శిగా బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కోశాధికారిగా కొన్నే ఉపేందర్, ఉపాధ్యక్షులుగా గంగిశెట్టి మహేష్ కుమార్, గుడికందుల కృష్ణ, చిటుకుల ఆంజనేయులు, వల్లాల మధు, సహాయ కార్యదర్శులుగా జీ.ప్రవీణ్ కుమార్, పీ.రాజు,గోవర్ధన్ , కార్యవర్గ సభ్యులుగా చెల్లోజు నవీన్ చారి, పోచంపల్లి రజిత శ్రీనివాస్, గన్ను కార్తిక్, చిటుకుల అశోక్, ఓంకార్, సల్ల రవీందర్, ఎండి అఫ్రోజ్ , రమేష్ యాదవ్, మహిపాల్, తుంగ కౌశిక్ తదితరులు ఎన్నికయ్యారు.

## ఉరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి రథోత్సవములో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**
**- మాజీ ఎంపీపీ శ్రీనివాస్**



తొలిఅడుగు, కల్వకుర్తి, జనవరి 29 : జడ్చర్ల నియోజకవర్గం లోని ఊర్కొండపేట లో మంగళవారం తెల్లవారుజామున శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి రథోత్సవ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్,జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న కల్వకుర్తి నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ యాదవ్, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రసిద్ధమైన దేవస్థానాలలో ఊర్కొండ ఆంజనేయ స్వామి దేవాలయం చాలా ప్రసిద్ధమైనదని తెలిపారు తెలంగాణ ప్రభుత్వం ఈ దేవాలయానికి ప్రత్యేక నిధులు కేటాయించి దేవాలయ అభివృద్ధి లో పాలుపంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, మాజీ ఎంపీపీ గోవర్ధన్, మాజీ సర్పంచ్ లు మ్యాకల శ్రీనివాసులు, బోస్ వెంకటయ్య,లింగం గౌడ్,నాయకులు శరత్ చంద్ర శర్మ, బన్నె శ్రీధర్,విష్ణువర్ధన్ యాదవ్, టి.వి గౌడ్,నరేందర్ గౌడ్,మహేష్ నేత,కృష్ణ యాదవ్,రాజు, సాయి బాబా వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ జేయూ జనగామ జిల్లా కమిటీ ఎన్నిక అధ్యక్షుడిగా ఉప్పలంచి నరేందర్

**- ప్రధాన కార్యదర్శిగా బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్**
**- కోశాధికారిగా కొన్నె ఉపేందర్**








తొలిఅడుగు, జనగామ, జనవరి 29 : తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీఎస్ జేయూ) జనగామ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ఎస్.ఎస్.ఎన్ గార్డెన్స్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగౌని పురుషోత్తం గౌడ్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఎం.శివకుమార్, గౌరవ సలహాదారుడిగా చీల కిరణ్ కుమార్, అధ్యక్షుడిగా ఉప్పలంచి నరేందర్, ప్రధాన కార్యదర్శిగా బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కోశాధికారిగా కొన్నె ఉపేందర్, ఉపాధ్యక్షులుగా గంగిశెట్టి మహేశ్ కుమార్, గుడికందుల కృష్ణ, చిటుకుల అంజనేయులు, వల్లాల మధు, సహాయ కార్యదర్శులుగా జి.ప్రవీణ్ కుమార్, పి.రాజు, పన్నీరు గోవర్ధన్, కార్యవర్గ సభ్యులుగా చెల్లోజు నవీన్ చారి, పోచంపల్లి రజిత శ్రీనివాస్, గన్ను కార్తీక్, చిటుకుల అశోక్, ఓంకార్, సల్లా రవీందర్, ఎండీ.అఫ్రోజ్, రమేశ్ యాదవ్, మహిపాల్, తుంగ కౌశిక్, గుండా రాజు, బాలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మతుకు నిధులు మంజూరు

**– బిటి రోడ్ల మరమ్మత్తులకు రూ.5కోట్ల 13లక్షల నిధులు మంజూరు.. – మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



తొలిఅడుగు, సిద్దిపేట జిల్లా, జనవరి 29 : సిద్దిపేట నియోజకవర్గం లోని ఐదు మండలాల్లో పలు బిటి రోడ్ల మరమ్మత్తులకు రూ.5 కోట్ల 13లక్షల నిధులు మంజూరు అయినట్లు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు తెలిపారు.. ఈ సందర్భంగా మాట్లాడుతు ఇటీవల పలు రోడ్లు పాడయ్ పోయి ప్రజల ప్రయాణానికి ఇబ్బందిగా మారిందన్నారు.. నియోజకవర్గం లోని నారాయణ చిన్న కోడూరు మండలం లోని చిన్న కోడూరు చౌడారం వెళ్లే రహదారి లో చిన్న కోడూరు %ూఔణ% నుండి చౌడారం వరకు ముడున్నర కిలోమీటర్ల రోడ్డు మరమ్మత్తు కు రూ.1కోటి 58లక్షలు, నారాయణ రావు పెట మండలం లోని కోదండ రావు పల్లి గ్రామం నుండి లక్ష్మి దేవి పల్లి ఎస్సి కాలనీ వరకు కిలోమీటరన్నర రోడ్డు మరమ్మత్తుకు రూ.66.30లక్షలు, నంగునూర్ మండలం లోని అక్కెన పల్లి నుండి కరీంనగర్ జిల్లా బర్డర్ వరకు కిలోమీటరన్నార రోడ్డు మరమత్తుకు రూ.59 లక్షలు, సిద్దిపేట అర్బన్ మండలం లోని బూరుగుపల్లి వడ్డెర కాలనీ నుండి ఎన్సాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ని తిప్పర వేణి కాలనీ వరకు కిలోమీటరన్నరకు రూ.66.74 లక్షలు, సిద్దిపేట రూరల్ మండలం లోని రఘూవా పూర్ నుండి హాసన్ మీరా పూర్ వరకు దాదాపు 4 కిలోమీటర్లు రూ.1 కోటి 63 లక్షలు మంజురు అయ్యాయని తెలిపారు.. వెంటనే పనులు ప్రారంభించాలని సంబందిత అధికారులను హరీష్ రావు గారు ఆదేశించారు

# నెల్లిమర్ల అమరవీరుల 31 వ వర్ధంతి సంస్కరణ సభ




తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, జనవరి 29 : నెల్లిమర్ల అమరవీరుల 31 వ అదంతా సందర్భంగా జంగారెడ్డిగూడెం మార్కెట్ యార్డ్ లో ఎం శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం నెల్లిమర్ల అమరవీరుల సంస్కరణ సభ జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర కోశాధికారి కె.వి రమణ మాట్లాడుతూ 31 సంవత్సరాల క్రితం నెల్లిమర్ల కార్మిక వర్గం విరోచితమైన పోరాటం చేసిందని లాకోట్లు మిల్లి మూసివేతలకు వ్యతిరేకంగా ఇఫ్ట్ నాయకత్వంలో విశాల ప్రజా ఉద్యమాన్ని నిర్మించారని 40 గ్రామాలలో ఉన్న కార్మికులు అక్కడ విద్యార్థులు మహిళలు ఇతర ప్రజలను సమీకరించి ఉద్యమ నిర్మాణం చేయడం జరిగిందని మినీ చికాక ఉద్యమంగా పేరు పొందిందని అన్నారు. జూట్ మిల్లు యాజమాన్యం ఆ నాస్తి రాష్ట్ర ప్రభుత్వం కుమ్మక్కై వేతనాల కోతలు దీర్ఘకాలిక లాకౌట్లు వేయడాన్ని ఖండిస్తూ అంతిమంగా తాడోపేడో తేల్చుకోవాలని గతంలో ఎన్నడూ లేని విధంగా చెన్నై కోల్కత్తా రైల్వే మార్గాన్ని 9 గంటల పైగా నిర్బంధించారని ఆనాడు అక్కడ ఉన్న ఈఫ్ట్ నాయకత్వాన్ని సంపాద అనే ప్రభుత్వ దుర్బుద్ధితో కాల్పులు జరిపించిందని నాయకుడిని రక్షించుకోవడం కోసం ఐదుగురు కార్మికులు అమరులయ్యారని వందలాది మంది కార్మికులు ప్రజలకు గాయాలయ్యాయి అని అన్నారు. ఆనాటి పోరాటం నేటికి కార్మిక వర్గానికి ఎంతో ఆదర్శనీయమని రమణ అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44వ కార్మిక రక్షణ చట్టాలను రద్దు చేసిందని కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందని, ఈ సంవత్సరం ఏప్రిల్ నెల నుండి అవి అమలు చేయాలని చూస్తున్నారని, ఇవి ముమ్మాటికి కార్మిక వ్యతిరేక మైన వని రమణ ఆరోపించారు. ఏ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ సభ్యులు సరియం రామ్మోహన్ మాట్లాడుతూ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్కీమ్ వర్కర్ల పేరు పైన గౌరవ వేతనం పేరుపైన ఉద్యోగ కార్మిక వర్గాలను వెట్టిచాకి చేపిస్తూ పని గంటలు పెంచాలని శ్రామిక వర్గాన్ని బానిస బతుకుల వైపు తీసుకు వెళుతున్నారని మరోపక్క నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెంచి వేస్తూ ప్రజల బతుకులు చిన్నాభిన్నం చేస్తున్నారని విమర్శించారు. ఇటువంటి వాటి విధానానికి వ్యతిరేకంగా దేశభక్తి పోరాటాలతో ముందుకు రావాలని రామ్మోహన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొడిదోలు దుర్గారావు, గంపల వెంకటేశు, పూడి గంగారాం, ఇప్పుడు పల్లారావు, దున్న రాధాకృష్ణ, దొండపాటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన సైబరాబాద్ సీపీ




తొలిఅడుగు, కల్వకుర్తి, జనవరి 29 : తలకొండపల్లి పోలీసు స్టేషన్‌ను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులపై ఆరా తీశారు. డ్రగ్స్, గంజాయి విక్రయాలపై సీరియస్‌గా దృష్టిపెట్టాలని, అందరూ సీరియస్‌గా పనిచేయాలని, అనుమానిత ప్రాంతాలు, వ్యక్తులపై నిఘా వేసి ఉంచాలని పోలీసులను ఆదేశించారు. కేసుల దర్యాప్తు ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉండొద్దన్నారు. పోలీస్ స్టేషన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను చూసి మెచ్చుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు వివరించాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులకు సంబంధించిన ఫైళ్లను రికార్డులను పరిశీలించి పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది ప్రతీ ఒక్కరూ సాంకేతిక పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఫంక్షన్ వర్టికల్ పై సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీసులు ప్రజలు మన్ననలు పొందేల విధులు నిర్వహించాలని మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. దాదాపు గంట పాటు అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ డిసిపి బి.రాజేష్, అడిషనల్ డీసీపీ రామ్ కుమార్

షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి, ఆమనగల్ ఇన్ స్పెక్టర్ ప్రమోద్ కుమార్, స్థానిక ఎస్సై ఏ శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణానికి ఆదేశాలు ఇవ్వండి

**– ముఖ్యమంత్రిని కోరిన దాసరి శేషు**



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, జనవరి 29 : ఎప్పటినుంచో నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న జంగారెడ్డిగూడెం మురుగలంపల్లి వయా శ్రీనివాసపురం, మైసన్నగూడెం, రోడ్డు నిర్మాణానికి వెంటనే ఆదేశాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు కోరారు . ఈరోజు అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయం కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని కలిసిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు, ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణం కోసం వినతి పత్రం ఇచ్చారు. గత వైసిపి హాయంలో ఈ రోడ్డు కోసం పార్టీ నాయకులతో కలిసి అనేక పోరాటాలు చేసి రెండుసార్లు అరెస్టు కూడా అయ్యానని, రోడ్డు పనులు మొదలుపెట్టి మధ్యలోనే ఆపేసారని, దానివల్ల ఈ ప్రాంత ప్రజలు ప్రయాణికులు, దుమ్మి గుంతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అప్పుడు మంజూరైన నిధులు దారి మళ్ళీ మళ్ళించడంతో గుత్తేదారు మధ్యలో నే నిర్మాణ పనులు ఆపేసారని, కావున ఈ రోడ్డు నిర్మాణం కోసం నిధులు కేటాయించి వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టడానికి అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ నేను పరిశీలించి తగు చర్యలు చేపట్టేలా చూస్తానని సానుకూలంగా స్పందించారని శేషు తెలిపారు. శేషుతోపాటు వెళ్లిన వారిలో మండల ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి తాళ్లూరి వెంకటేశ్వరరావు, రొంపిలి శ్రీను ఉన్నారు.

# జనగామ అమ్మ ఫౌండేషన్



తొలిఅడుగు, జనగామ, జనవరి 29 : కిర్తిశేషులు కిర్తి సోమయ్య జ్ఞాపకార్థం 25వ వర్ధంతి భార్య కిర్తి సోమలక్ష్మి కుమారుడు – కోడలు కిర్తి శ్రీకాంత్ మహేశ్వరి మనవడు మనవరాలు హర్షిత్ సంహిత,కూతురు అల్లుడు కోవూరి కావ్య కిరణ్ కుమార్ మానవద్లు ధనుష్ రోహిత్ అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి బింగి నర్సింహులు బేద్రకోట రాము తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రజలు దాతలు పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకలు మరియు జ్ఞాపకార్థం సందర్భంగా అన్నదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని మీ గ్రామాలలో పట్టణాలలో ప్రతి ఒక్కరూ రాబోయే తరాలకు ప్రతి ఒక్కరు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమంలో సమాజంలో మరలా జీవిస్తున్న నిరాశ్రయులకు అనాధలకు అండగా నిలవాలని ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జనగామ అమ్మ ఫౌండేషన్ టీం ప్రతి ఒక్కరిని ప్రార్థిస్తున్నామని తెలిపారు.

# సంపాదకీయం

యుజిసి మార్గదర్శకాల రచ్చ!

ఉన్నత విద్యలో సంస్కరణల ఆవశ్యకతను నొక్కిచెబుతూ జాతీయ విద్యావిధానం చేసిన సిఫార్సుల మేరకు ఆ దిశగా యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్(యుజిసి) వేసిన తొలి అడుగే వివాదాస్పదంగా మారింది. వర్శిటీలు, కాలేజీల్లో నియామకాలు, పదోన్నతులలో కీలకమార్పులను సూచిస్తూ చేసిన పలుసూచనలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. 'విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో లెక్చరర్లు, బోధనా సిబ్బంది నియామకం, పదోన్నతుల కోసం కనీస అర్హతలు, ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణకు మార్గదర్శకాలు' పేరిట యుజిసి రూపొందించిన ముసాయిదా దీనికంతటికీ కారణం. ఈ ముసాయిదాలోని అనేక సూచనలు ఆహ్వానించదగినవే అయినప్పటికీ, కీలకమైన అంశాలు వివాదాలకు తావిచ్చేవిగా ఉండటంతో పలు రాష్ట్రాలనుంచి నిరసనలు వ్యక్తమవుతున్నాయి. యుజిసి రూపొందించిన ముసాయిదాకు అంగీకార ముద్రపడితే, దేశంలోని కేంద్రీయ, డీమ్డ్, రాష్ట్ర, ప్రైవేట్ వర్శిటీలన్నింటికీ ఈ మార్గదర్శకాలు శిరోధార్యమవుతాయి. వైస్ చాన్సలర్ల పదవీ కాలాన్ని ఐదేళ్లకు పెంచడం, అన్ని వర్శిటీలలో పిహెచ్‌డి మూల్యాంకనానికి ఒకే పద్ధతిని అనుసరించేలా చర్యలు తీసుకోవడం, ఉన్నత విద్యాసంస్థలు ప్రతి సెమిస్టర్‌కు 15 వారాల పాటు పని చేయడం వంటి పలు ప్రతిపాదనలు సమంజసమైనవే. అయితే యుజిసి ముసాయిదాలో వైస్ చాన్సలర్ల నియామక ప్రక్రియపై చేసిన మార్పులు, చేర్పులు వివాదానికి దారితీస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న నిబంధనల మేరకు యూనివర్శిటీ వైస్ చాన్సలర్ పదవికి పదేళ్లు ప్రొఫెసర్‌గా పనిచేసిన సమర్థుడైన, నాయకత్వ లక్షణాలు కలిగిన విద్యావేత్తలు అర్హులు. యుజిసి తాజా ముసాయిదా ప్రకారం ఇకపై కాలేజీ ప్రిన్సిపాల్, యూనివర్శిటీ వైస్ చాన్సలర్ల నియామకం కోసం దేశవ్యాప్తంగా వార్తాపత్రికల్లో ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. అభ్యర్థులలో పోటీతత్వాన్ని పెంచే ఈ నిబంధన బాగానే ఉన్నా, ఉన్నత విద్యారంగంతో ఏమాత్రం సంబంధం లేనివారిని సైతం వైస్ చాన్సలర్లుగా నియమించవచ్చనే ప్రతిపాదన ఆందోళన కలిగిస్తోంది. విద్యావేత్తలు వైస్ చాన్సలర్లయితే వర్శిటీ అభివృద్ధికి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయగలుగుతారు. ఈ నిబంధనను మార్చి, ఏ రంగంలోనివారైనా ఈ పదవిని చేపట్టవచ్చునని ముసాయిదాలో పేర్కొనడం వెనుక కేంద్రప్రభుత్వం చిత్తశుద్ధిని శంకించవలసి వస్తోంది. పైగా వైస్ చాన్సలర్ల ఎంపికకు సెర్చ్ కమిటీ ఏర్పాటునుంచి, నియామకం వరకూ పూర్తిగా గవర్నర్లకే అధికారం ఉంటుంది. దీనిపై బిజెపియేతర రాష్ట్రప్రభుత్వాలు భగ్గుమంటున్నాయి. యూనివర్శిటీలపై పెత్తనం చెలాయించేందుకు యుజిసిని కేంద్రం పావుగా వాడుకుంటోందని, విసిలుగా సంఘ్‌పరివార్ సభ్యుల్ని నియమించుకునేందుకు ఇది ఒక ఎత్తుగడ అంటూ ధ్వజమెత్తుతున్నాయి. తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాలు యుజిసి ముసాయిదాపై తీవ్ర అభ్యంతరాలు లేవనెత్తుతున్నాయి. తమిళనాడు, కేరళ మరో అడుగు ముందుకు వేసి, యుజిసి ముసాయిదాను నిరసిస్తూ చట్టసభల్లో తీర్మానాలు సైతం చేశాయి. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రప్రభుత్వాలు లేవనెత్తుతున్న సందేహాలకు, అవి విసురుతున్న సవాళ్లకు జవాబు ఇవ్వవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వంపై ఉంది. రాష్ట్ర విశ్వవిద్యాలయాల కోసం కేంద్రం ఖర్చు చేస్తున్నదేమీ లేదు. రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసే నిధులే యూనివర్శిటీలకు ప్రధాన వనరు. అధ్యాపకుల జీతభత్యాలు, నిర్వహణ వంటివన్నీ రాష్ట్ర ప్రభుత్వాలే చూసుకుంటున్నాయి. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మారిన యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్. ఆయా రాష్ట్రాలలోని వర్శిటీలకు చాలాకాలంగా గ్రాంట్లు మంజూరు చేయడం లేదు. ప్రభుత్వ వర్శిటీలకు పైసా కూడా ఖర్చు చేయని కేంద్రం రెగ్యులేషన్ల పేరిట వాటిపై పెత్తనం చెలాయించేందుకు పూనుకోవడమేమిటన్న ప్రశ్న సహేతుకమైనదే. స్వాతంత్ర్యానంతరం విద్యను రాష్ట్రాల జాబితాలో చేర్చినా, ప్రణాళికలు, బోధనా పద్ధతుల్లో వ్యత్యాసాలు పెరిగిపోయిన దృష్ట్యా 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఉమ్మడి జాబితాలోకి మార్చారు. అయినప్పటికీ, రాజ్యాంగం ప్రకారం సమన్వయం, విద్యాప్రమాణాల ఏర్పాటుకే కేంద్ర ప్రభుత్వ అధికారం పరిమితం. వర్శిటీలకు సంబంధించి ఎక్కువ అధికారాలు రాష్ట్రప్రభుత్వాలకే దఖలుపడ్డాయి. కాదని, వాటిపై కేంద్రం అధికారం చెలాయించజూస్తే, రాష్ట్రప్రభుత్వాలు న్యాయస్థానాలను ఆశ్రయించవలసిన అగత్యం ఏర్పడుతుంది. అంతకుమించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణాత్మక వైఖరి ఉన్నత విద్యకు, విద్యార్థుల భవిష్యత్తుకు శాపంగా పరిణమించే ప్రమాదం ఏర్పడుతుంది. ముసాయిదాలో మార్పు చేర్పులకు విద్యావేత్తలు, ప్రజలనుంచి సూచనలను యుజిసి ఆహ్వానించిన నేపథ్యంలో ప్రధానమైన లోటుపాట్లను సవరించి, ఉన్నత విద్యను మరింత మెరుగుపరిచే దిశగా ముందడుగు వేయడం అత్యంత ఆవశ్యకం.

# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ కె వెట్రీస్ సెల్వి**



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, జనవరి 29 : జిల్లాలో మార్చి 1వ తేదీ నుండి ఇంటర్మీడియట్ థియ రీ పరీక్షల ను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి సంబంధిత అధికారులు ఆదేశించారు.

కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో బుధవారం ఇంటర్ పరీక్షలు నిర్వహణపై జిల్లా కలెక్టరేట్ వెట్రి సెల్వి అధ్యక్షతన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 55 పరీక్ష కేంద్రాల్లో మార్చి 1వ తేదీ నుంచి మార్చి 20వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలో నిర్వహిస్తున్నామని, పరీక్షలకు 33,511 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు చెప్పారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకుని పరీక్ష అనంతరం తిరిగి వారి స్వస్థలాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలన్నారు.

సంబంధిత బస్సుల ఫిట్నెస్ ముందుగానే పరిశీలించుకోవాలని కండిషన్లో ఉండేటట్లు చూసుకోవాలన్నారు. అందుబాటులో ఉంచాలన్నారు అన్ని పరీక్షా కేంద్రాలు ప్రాక్టికల్స్ నిర్వహించే అన్ని సెంటర్లలో సీసీ కెమెరాల నిఘా ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాలకు నో సెల్ ఫోన్ జోన్ గా నిర్దేశించడం జరిగిందని పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్లు అనుమతించబడమన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ 08812230197 ఫోన్ నెంబర్ ఏర్పాటు చేశారని, దీంతోపాటు కలెక్టరేట్ పోలీస్ కార్యాలయంలో కూడా కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హాల్ టికెట్లు విషయంలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాక్టికల్స్ థియరీ పరీక్షలకు ఫ్లేయింగ్ స్కడ్స్, సీట్టింగ్ స్కడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లో ఉదయం 8:30 గంటల నుంచి పరీక్ష ముగిసే వరకు ఆయా షాపులను మూసి ఉంచాలన్నారు.



అన్ని పరీక్షా కేంద్రాలలో అవసరమైన మందులు ఓ ఆర్ఎస్ ప్యాకెట్లతో వైద్య సిబ్బందిని, అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తాగునీరు పారిశుద్ధం ఏర్పాట్లు ప్రతిరోజు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆ అధికారులకు అప్పగించిన విధులను అందరూ బాధ్యతతో నిర్వయించి పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎస్ఎన్ఎల్ అమలు చేయాలన్నారు. ప్రశ్న పత్రాలను తరలించి సమయంలో ఆ వాహనాలకు జిపిఎస్ ఉండేలా పరిశీలించుకోవాలని సూచించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రేపు చంద్రశేఖర్ బాబు మాట్లాడుతూ ఫిబ్రవరి 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 29 పరీక్ష కేంద్రాల్లో ప్రాక్టికల్స్ (ఒకేషనల్) ఫిబ్రవరి 10 నుంచి 20వ తేదీ వరకు 69 పరీక్ష కేంద్రాల్లో ప్రాక్టికల్స్( జనరల్ ) పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు అడిషనల్ ఎస్పీ ఎన్ సూర్యచంద్రరావు, వీఆర్వో వి విశ్వేశ్వరరావు, ఆర్ ఐ ఓ కే చంద్రశేఖర్ బాబు, డీఈవో బి ప్రభాకరరావు, డీఈసీ కమిటీ సభ్యులకు, డిపిఓ కే అనురాధతోపాటు పోస్టల్ వైద్య ఆరోగ్యశాఖ ట్రాన్స్కో తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శిరస్త్రాణం మీ కుటుంబ రక్షణకు సోపానం

**– మానవ తప్పిదాలు,నిర్లక్ష్యం అజాగ్రత్త వల్ల రోడ్డు ప్రమాదాలు**




తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, జనవరి 29 : కొత్తపేట శిరస్త్రాణం మీకే కాకుండా తమ కుటుంబ సభ్యుల రక్షణకు సోపానం లాంటిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేట పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే సత్యానందరావు హెల్మెట్ ధరించి ర్యాలీలో పాల్గొన్నారు.రోడ్డు భద్రతా నియమాల అవగాహనలో భాగంగా వాడపాలెం గ్రామం నుండి కొత్తపేట మారుతీ నగర్,కౌశిక రోడ్డు మీదుగా బస్టాండ్ సెంటర్ మీదుగా కొత్తపేట ప్రధాన రహదారిపై బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొత్తపేటలో జరిగిన సమావేశంలో యువ నాయకులు బండారు సంజీవ్,సర్కిల్ ఇన్స్పెక్టర్ విద్య సాగర్,తహశీల్దారు యడ్ల రాంబాబు,నాలుగు మండలాల స్టేషన్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ప్రమాదం జరగడం అంటే రోడ్డు మీద పడటం కాదు కుటుంబమే రోడ్డు మీద పడటమని ఉదహరించారు.రోడ్డు భద్రతా,ప్రమాదాల నివారణపై ప్రజలకు,వాహనదారులకు అవగాహన కల్పించేందుకు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగి ఏ ఒక్కరూ విలువైన ప్రాణాలు కోల్పోకూడదనే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.అందుకే అందరికీ అవగాహన కల్పిస్తున్నాం,కేవలం మానవ తప్పిదాలు,నిర్లక్ష్యం,అజాగ్రత్త వల్లే రోడ్డు ప్రమాదాలకు కారణమని చెప్పారు.ద్విచక్ర వాహనం నడిపేతప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించడం,పెద్ద వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్టు ధరించడం%ా%అధిక వేగంతో ప్రయాణించడం%ా%ట్రిపుల్ రైడింగ్,బైక్ రేసింగ్,సామర్థ్యానికి మించి రవాణా చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి.పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు.రోడ్డు ప్రమాదాలకు గురై మీ కుటుంబాలకు దుఃఖం మిగల్చొద్దని అలాగే మీ తల్లిదండ్రులకు గర్భశోకం మిగల్చొద్దని సత్యానందరావు హితబోధ చేశారు.

మద్యం తాగి వాహనం నడిపితే ఆ ప్రయాణం యమపురికే అని మద్యం తాగి ఆ మత్తులో వాహనం నడపడం వల్ల ప్రమాదాలే జరుగుతాయన్నారు.ఆ ప్రమాదాల వల్ల మీ ప్రాణాలు కోల్పోవడమే కాకుండా ఎదుటివారి ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉందనన్నారు.తద్వారా మీ కుటుంబాలకే కాదు ఎదుటి వారి కుటుంబాలకు శోకం మిగిల్చిన వారవుతారని చెప్పారు.

గంజాయి మత్తు నీ కుటుంబం చిత్తు

గంజాయి మత్తు నీ కుటుంబాన్ని చిత్తు చేస్తుందని,నీ బతుకు నీ కుటుంబ సభ్యుల బ్రతుకును నడిరోడ్డు మీద పడేస్తుందనీ హితవు పలికారు.గతంలో మన నియోజకవర్గంలో గంజాయి ఏరులై పాడేదని గంజాయి మత్తులో విశాక్షణా రహితంగా దాడులు చేయడమే కాక తమకు తామే ప్రాణాలు తీసుకున్న ఘటనలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశారు.గంజాయి మత్తులో పడి ప్రాణాలు కోల్పోయిన వాటి భార్యా పిల్లలు బ్రతుకులు చిత్రమైన ఘటనలు మన నియోజకవర్గంలో చూశామని కానీ నేడు మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి చారలు మన నియోజకవర్గంలోనే కాదు రాష్ట్రంలో కూడా తగ్గాయని తెలిపారు.నియోజకవర్గంలో ఎటువంటి మత్తు పదార్థాల అవశేషాలు కూడా లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సత్యానందరావు ఆదేశించారు.

రోడ్డు ప్రమాద నివారణలో యువత భాగస్వామ్యం కీలకం

రోడ్డు ప్రమాదాలు జరిగేవి అధికంగా యువకులకేలని కావునా వారిని భాగస్వామ్యం చేయడం వల్ల,నియమాలు పాటించేలా చేయడం వల్ల ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని చెప్పుకొచ్చారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాల్లో పోల్గొనేందుకు ముందుకు రావాలి. రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తే ఆ కుటుంబాలు పడే బాధలను అందరికీ వివరించాలని తద్వారా రోడ్డు భద్రతా నియమాలను పాటించేలా చెయ్యోచ్చని అన్నారు. తక్కువ దూరమే కదా ఇప్పుడే వచ్చేస్తాం అనే ఆలోచనతో హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం మంచిది కాదని రోడ్డు ప్రమాదం జరిగి చిన్న గాయం గానీ చిన్న రక్తస్రావం కానీ లేకపోయినా తలకుతగిలే దెబ్బ వల్ల కోల్పోయిన ప్రాణాలు సంఘటనలు ఎన్నో చూసామని చెప్పారు. సైబర్ నేరాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం,అధికారులు సూచించిన నియమాలను పాటించాలని సత్యానందరావు కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ప్రత్యేక జాబ్ మేళా

**– దివ్యాంగుల కళ్లలో ఆనందం నింపిన జాబ్ మేళా**

తొలి అడుగు, జంగారెడ్డిగూడెం జనవరి 29 : దివ్యాంగులకు సాధకారిత కల్పించేందుకు స్వావలంబనను ప్రోత్సహించేందుకు నిర్వహించిన జాబ్ మేళాలో ప్రముఖ సంస్థలు భాగస్వామి కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కె వెట్రి సెల్వి తెలిపారు. బుధవారం స్థానిక వై ఏ టి లో రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్, డి ఆర్ డి ఏ, జిల్లా ఉపాధి శాఖ, ఏపీ ఎస్ ఎస్ డి సి, సంయుక్తంగా విభిన్న ప్రతిభావంతులకు నిర్వహించిన ప్రత్యేక జాబ్ మేళాలో జడ్పీ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ, ఏలూరు శాసనసభ్యులు బడేటివి రాధాకృష్ణ, జిల్లా కలెక్టర్ కె వెట్రి సెల్వి , పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు పొందిన వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ పెగ్రస్ లో పలువురి దివ్యాంగులు ఉద్యోగాలు ఇతర ఉపకరణాలు కోరుతూ అర్జీలు అందించడం జరిగిందన్నారు, వీటిని దృష్టిలో ఉంచుకొని దివ్యాంగులకు ప్రత్యేక జాబ్ మేళాను చేపట్టడం జరిగిందన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని ఇకపై ఆరు నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహించదలచామన్నారు. కేవలం ఉద్యోగాలకే కాకుండా వ్యాపారవేత్తలుగా కాదలిస్తే అందుకు అవసరమైన బ్యాంకు రుణాలు అందిస్తామన్నారు. జిల్లాలో గత ఏడు నెలల్లో 27 జాబి మెదలు నిర్వహించగా వాటిలో 132 వివిధ కంపెనీలు భాగస్వామ్యం అయ్యాయన్నారు. వాటిలో 1592 మందికి ఉద్యోగ అవకాశాలు లభించేయన్నారు.

జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ గంట పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ దివ్యాంగులు ఏ విషయంలోనూ అధైర్య పడవద్దని నిరాశ చెందవద్దని అన్నారు. జాబ్ మేళాలో పాల్గొని తమ ప్రతిభ కనబరిచి మంచి ఉద్యోగాలు పొందడం ద్వారా వన్నాత స్థితికి రావాలని సూచించారు. జాబ్ మేళాలో బిగ్ బాస్కెట్, రిలయన్స్, అమెజాన్, కళానికేతన్ వంటి కంపెనీలు పాల్గొని సుమారు 200 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఆర్ విజయ రాజు,



ఏలూరు అచ్యుత అంబరీష్, సెట్ వెల్ సీఈఓ ప్రభాకర్ రావు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి రాంకుమార్, జిల్లా యువజన అధికారి దూరం కిషోర్, తాసిల్దార్ శేషగిరి, పలు దివ్యాంగుల సంక్షేమ సంఘ ప్రతినిధులైన అయిన వీరభద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిశనగలు తింటే ఏ జబ్బురాదు?



**తొలిఅడుగు, ఆరోగ్యం :** పచ్చి శనగలు గురించి అందరికి తెలిసిందే. వీటిని టైం పాస్ కి ఒక్కటి తింటే ఇంకా అలాగే తినాలనిపిస్తుంది. పైగా ఇవి ఆరోగ్యానికి చాలా మంచివి. మంచి స్నాక్స్ లా వీటిని తినొచ్చు.వీటిలో కొలెస్ట్రాల్ చాలా తక్కువగా ఉంటుంది. ఇవి గుండెకు చాలా మేలు చేస్తాయి. పచ్చి శనగలలోని యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.పచ్చి శనగల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. కాబట్టి డయాబెటిక్ పేషెంట్లు పచ్చి బఠాణీలను నిర్భయంగా తినవచ్చు. షుగర్ లెవెల్స్ పెరుగుతాయన్న భయం ఉండదు.పచ్చి శనగలు తక్షణ శక్తినిచ్చే పోషకాహారం. పచ్చి శనగలు తినడం వల్ల రోజంతా ఎనర్జిటిక్గా ఉండవచ్చు. ఇది కడుపు నిండిన భావన కలిగిస్తుంది. పని చేయడానికి తక్షణ శక్తిని ఇస్తుంది. పచ్చి శనగల్లో డైటరీ ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. జీర్ణ సమస్యలతో బాధపడుతుంటే, ఖచ్చితంగా నానబెట్టిన పచ్చి శనగలు తినాల్సిందే. అంతేకాకుండా, పచ్చి శనగలు బరువును నియంత్రించడంలో కూడా సహాయపడతాయి.ప్రోటీన్ ఉండే వెజిటబుల్స్లో శనగలు ముఖ్యమైనవి. పచ్చి శనగల్లోని ప్రొటీన్ కండరాల నిర్మాణానికి, శరీర విధులకు, రక్త ప్రసరణలో సహాయపడుతుంది. పచ్చి శనగల్లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ ఆహారం శరీరంలో రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. పచ్చి శనగలు క్రమం తప్పకుండా తినడం వల్ల జ్వరం, జలుబు వంటివి దరిచేరవు.నాన బెట్టిన పచ్చి శనగలను పోషకాహార పవర్హౌస్ అని అంటారు. పచ్చి శనగలను నీటిలో నానబెట్టి తినడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శరీరానికి ఇలా చాలా రకాల ప్రయోజనాలు లభిస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. కాబట్టి ఖచ్చితంగా ఇలా నాన బెట్టిన పచ్చి శనగలని ఖచ్చితంగా తినండి. ఎల్లప్పుడూ ఎలాంటి రోగాలు రాకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండండ

# మేక పాలు తాగడం వల్ల బోలెడు లాభాలు..!

సాధారణంగా మనం ఎక్కువగా ఆవు లేదా గేదె పాలు తాగడానికి మక్కువ చూపుతూ ఉంటాము.. అయితే కొంత మంది మేక పాలు తాగడం వల్ల కూడా ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. ఎక్కువగా గొర్ల కాపరులు వీటితోనే తమ కడుపుని నింపుకొంటూ ఉంటారు. ముఖ్యంగా మేకలు భూమి మీద మొలిచిన ప్రతి గడ్డిని కూడా తినడానికి ఇష్టపడతాయి.. అందుకే వీటి పాలలో చాలా పోషకాలు కూడా ఉంటాయని నిపుణులు తెలియజేస్తున్నారు. అయితే మేక పాలలో ఉండే పోషకాలు శరీరానికి చాలా సమృద్ధిగా ఉంటాయట. ముఖ్యంగా ఇందులో ఉండే ప్రోటీన్స్, క్యాల్షియం వంటివి ఎముకలు దృఢంగా ఉండడానికి సహాయపడతాయట.. మేక పాలలో ఉండేటువంటి అమినోయాసిడ్స్ శరీరానికి కావలసిన పోషకాలను సైతం అందించడానికి సహాయపడుతుంది. ఆవు పాల కంటే ఎక్కువగా మేక పాలలో ప్రోటీన్స్ విటమిన్లు తక్కువ లాక్టోస్ వంటివి ఉంటాయి. దీంతో మేకపాలు జీర్ణం అవ్వడానికి కూడా సులువుగా ఉంటుందట.. మేక పాలలో ఉండే బయో ఆర్గానిక్ సోడియం మన శరీరానికి చాలా మేలు చేస్తుందట. ఇందులో ఉండేటువంటి పోషకాలు కణాల అభివృద్ధికి కూడా ఉపయోగపడతాయట. మేక పాలు తాగడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ప్రతిరోజు మేక పాలు తాగడం వల్ల రక్తపోటుని కూడా నియంత్రించవచ్చుట. ఎవరైనా



డెంగ్యూ జ్వరం బారిన పడ్డ వారిలో రక్త ప్లేట్లు చాలా తక్కువగా ఉంటాయి.. అలాంటి వారికి మేక పాలు ఇస్తే తగిన ఫలితం లభిస్తుందట.. ఇది ఒక పోషకమైన ఎంపిక అంటూ కేవలం నిపుణులు తెలియజేస్తున్నారు.. శరీరానికి అవసరమైన పోషకాలను సైతం అందించగలరని నిపుణులు తెలియజేస్తున్నారు.. ఇది రక్త ప్లేట్లను సైతం పెంచడానికి అలాగే డెంగ్యూ వైరస్ పైన ప్రభావాన్ని చూపించడానికి చాలా సహాయపడుతుందట.. అందుకే మేక పాలు తాగడం వల్ల చాలా ఉపయోగాలు ఉంటాయి.

# తాటి ముంజలు తినడం వల్ల ఇన్ని ఉపయోగాలా..?



సమ్మర్ సీజన్ ఈసారి కాస్త ముందుగానే వచ్చేలా కనిపిస్తోంది.సూర్యుడు వేడి దాటికి తట్టుకునేందుకు ప్రజలు సైతం ఆరోగ్య పరంగా ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి.. ఈ సీజన్లో దొరికేటువంటి పండ్లు ఎక్కువగా తినడం వల్ల శరీరం డిహైడ్రేట్ కాకుండా ఉంటుంది.. ముఖ్యంగా పుచ్చకాయ, కర్బుజా కాయలు వంటి తినడం వల్ల నీటి శాతం ఎక్కువగా లభించడమే కాకుండా ప్రోటీన్లు కూడా ఎక్కువగా ఉంటాయి. వీటన్నిటి కంటే మానవ శరీరానికి మేలు చేసేటువంటి తాటి ముంజలు తినడం చాలా మంచిదట. గ్రామాలలో ఎక్కువగా తాటి ముంజలు దొరుకుతూ ఉంటాయి సిటీలలో కాస్త రేటు ఎక్కువ పెట్టి మరి కొంటూ ఉంటారు.. తాటి ముంజలలో విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. ముఖ్యంగా ఇందులో ~ా విటమిన్ పుష్కలంగా లభిస్తుంది.. అలాగే జింక్, విటమిన్– దీ,జ, ఐరన్ ఫాస్ఫరస్ పొటాషియం అంటివి కూడా పుష్కలంగా లభిస్తాయి. మన శరీరంలో నుండి వ్యర్థాలను సైతం బయటికి పంపించడానికి ఈ తాటి ముంజలు చాలా సహాయపడతాయి. అలాగే మలబద్ధక సమస్యను కూడా తగ్గిస్తాయి. వీటితో పాటు జీర్ణక్రియ శక్తి కూడా పెంచేలా సహాయపడతాయి. శరీరాన్ని సైతం చల్లపరిచే గుణం ఈ తాటి ముంజలలో పుష్కలంగా లభిస్తుంది.మొటిమలు తగ్గించడం ఎసిడిటీ సమస్యలను నిర్మూలించడం వంటి వాటిలో కూడా తాటి ముంజలు ఉపయోగపడతాయి.ముఖ్యంగా ప్రెగ్నెంట్ సమయంలో మహిళలు వీటిని తింటే మంచి బలాన్ని కూడా అంది స్తాయి. తాటి ముంజలకు ఉండే పొట్టును తీసి తినడం కంటే పొట్టుతో సహా తినడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉంటాయని నిపుణులు సైతం తెలుపుతున్నారు. అధిక బరువుతో ఇబ్బంది పడుతున్న వారికి తాటి ముంజలు తినడం వల్ల అధిక బరువు నుంచి నెమ్మదిగా తగ్గుతారు. కొబ్బరి బొండం లో ఉండేటు వంటి పోషకాలు తాటి ముంజలలో కాస్త ఎక్కువగానే లభిస్తాయి. మరి ఈ వేసవికాలంలో వీటిని తినడం మర్చిపోకండి.


తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# నా జీవితాన్ని గౌరవిస్తాను



తొలిఅడుగు, సినిమా నా జీవితాన్ని గౌరవిస్తాను అని సినీ హీరోయిన్ రష్మిక అన్నారు. ప్రస్తుతం విక్కీ కౌశల్‌తో కలిసి 'ఛావా' అంటూ %ా% రష్మిక సందడి చేయనున్నారు. లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కించిన ఈ చిత్రం ఫిబ్రవరి 14వ తేదీన విడుదల కానున్న సందర్భంగా ఈ సినిమా ప్రచారంలో భాగంగా నిర్వహించిన ఇంటర్వ్యూలో రష్మిక మాట్లాడుతూ... " నాకు సంతోషకరమైన ప్రదేశం ఏది అని అడిగితే వెంటనే ఇల్లు అని చెబుతాను. ఇంట్లో ఉంటే ఎంతో ఆనందంగా ఉంటుంది. పాజిటివ్‌గా అనిపిస్తుంది. ఎక్కడా పొందలేని ఆనందం ఇంట్లో లభిస్తుంది. ఎంతోమంది ప్రేమాభిమానాలు పొందినప్పటికీ నేను ఒక కుమార్తె, సోదరి, భాగస్వామిగా నా జీవితాన్ని గౌరవిస్తాను. అది పూర్తిగా నా వ్యక్తిగత జీవితం" అని చెప్పారు. ఇక ఎదుటి వ్యక్తిలో తనను ఆకర్షించే విషయాల గురించి మాట్లాడుతూ.. "కళ్లు మన మనసుకు ప్రతిబింబాలు. కళ్లతో పలికించే హావభావాలను నేను నమ్ముతాను. నవ్వుతూ ఉండే వ్యక్తులను ఇష్టపడతాను. అలాగే ఎదుటివారిని గౌరవించే వారంటే నాకు ఇష్టం" అని తెలిపారు.

# బుద్ధిలేక ఆ సినిమా చేశా



తొలిఅడుగు, సినిమా ఈ మధ్యకాలంలో సమంత పేరు మళ్లీ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా ట్రెండ్ అవ్వడం మొదలుపెట్టింది. సమంత – నాగచైతన్యకు విడాకులు ఇచ్చేసిన తర్వాత ఆమె పేరుపై ఎలాంటి ట్రోలింగ్ జరిగింది అన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఆ తర్వాత సమంత పేరు కన్నా నాగచైతన్య పేరుపై ఎక్కువగా పాజిటివ్ కామెంట్స్ వినిపించాయి. మళ్లీ నాగచైతన్య రెండో పెళ్లి చేసుకోవడంతో నాగ చైతన్య మూవ్ ఆన్ అవుతున్నాడు అని.. నాగచైతన్య మంచోడు అని ఒక వర్గం ప్రేక్షకులు అంటుంటే నాగచైతన్య వాడుకొని వదిలేసాడు సమంత అని మరొక వర్గం ప్రేక్షకులు మాట్లాడుతున్నారు. కానీ కొంతమంది సమంతపై ఇప్పటికి నెగటివ్గా మాట్లాడుతూ ఉండడం అందరికీ షాకింగ్ గా ఉంది . నాగచైతన్య రెండో పెళ్లిపై ఏ విధమైనటువంటి కామెంట్స్ చేయనే చేయలేదు సమంత. వాళ్ళ లైఫ్ వాళ్ళది నా లైఫ్ నాది అన్న రేంజ్ లోనే సమంత తన పని తాను చూసుకుంటుంది. కానీ కావాలనే కొంతమంది గెలికి సమంతను సమంత పేరుని ట్రోల్ చేస్తున్నారు. అయితే ఇలాంటి మూమెంట్లోనే సమంత ఫ్యాన్స్ కూడా సమంతకు సపోర్ట్ చేస్తూ మాట్లాడుతున్నారు. కాగా కొంతమంది సమంత అసలు "ఏం మాయ చేసావే" సినిమా చేయకుండా ఉండాల్సింది అని.. ఆ సినిమా చేయడం కారణంగానే కదా నాగచైతన్య పరిచయమయ్యాడు. ఆమె లైఫ్ ఇలా దాపరించింది. అదే ఆమె 'ఏం మాయ చేసావే-గురించి లేటెస్ట్ అప్డేట్స్, ఫోటోలు, వీడియోల కొరకు వెంటనే క్లిక్ చేయండి. 'ఏం మాయ చేసావే సినిమా చేయకుండా ఉండి ఉంటే పరిస్థితి వేరేలా ఉండేదిగా అంటూ చెప్పుకొస్తున్నారు. అయితే సమంత ఇన్నర్ ఫీలింగ్ కూడా ఇదే అంటూ కొంతమంది సామ్ ఫ్యాన్స్ చెబుతున్నారు.

# మరోసారి పోలీస్‌గా రవితేజ

తొలిఅడుగు, సినిమా మాస్ మహారాజ్ రవితేజ హీరో గా వస్తున్న మాస్ జాతర మూవీకి సంబంధించిన గ్లింప్స్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. భాను భోగవరపు దర్శకత్వం లో తెరకెక్కిన చిత్రం మాస్ జాతర మనదే ఇదంతా అనే ట్యాగ్ లైన్ తో వస్తోంది. ఇదిలావుండ గా రవితేజ పుట్టిన రోజు సందర్భం గా ఈ మూవీకి సంబంధించిన వీడియో గ్లింప్స్ ను విడుదల చేశారు. ఇందు లో ఎప్పటిలాగానే రవితేజ తన ఎనర్జిటిక్ యాక్టింగ్, కామెడీ ఎక్స్ ప్రెషన్స్ తో అదరగొట్టాడు. విక్రమార్కుడు లెవల్లో మాస్ యాక్షన్ సీన్స్ ఉన్నాయి. ఈసారి రవితేజ అభిమానులకు నిజంగానే మాస్ జాతర ఉండేలా ఉందని నెట్టింట చర్చ జరుగుతోంది. ఈ మూవీ లో రవితేజ సరసన హీరోయిన్ శ్రీలీల నటిస్తోంది. మే 9న మాస్ జాతర థియేటర్ల ముందుకు రానుంది. ఈ క్రమంలో మాస్ ఇమేజ్ తెచ్చుకున్న ప్రతి హీరో కెరీర్లో ఒక్కసారైనా పోలీస్ పాత్ర చేయాలని అనుకుంటాడు. ఆ పాత్రల్లో ఉండే హీరోయిజం వేరు. వాటికి పడే ఎలివేషన్లు వేరు. టాలీవుడ్లో ఖాకీ పాత్రల్లో అదిరిపోయే పెర్ఫామెన్స్ ఇచ్చి మరపురాని విజయాలు అందుకున్న హీరో ల్లో మాస్ రాజా రవితేజ ఒకడు. అతను విక్రమార్కుడు, పవర్, క్రాక్ సినిమా ల్లో పోలీస్ పాత్రలను ఎంత గొప్పగా పండించాడో అవి ఎంత పెద్ద విజయాలు సాధించాయో తెలిసిందే. మాస్ రాజా పోలీస్ పాత్రలు చేసిన సినిమాల్లో ఒక్క టచ్ చేసి చూడు మాత్రమే సరిగా ఆడలేదు. చివరగా క్రాక్ సినిమాలో పోలీస్ పాత్రను గొప్ప గా పండించాడు మాస్ రాజా. ఇప్పుడు మళ్లీ అతను ఖాకీ చొక్కా తొడిగాడు.



# సెట్స్‌పై వెళుతున్న దేవవకొండ మూవీ





తొలిఅడుగు, సినిమా టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ అంటే ఒక ఫేమ్ ఉంది. విజయ్, అర్జున్ రెడ్డి మూవీతో అందరినీ తన వైపుకి తిప్పుకున్నాడు. ఆ సినిమాతో మంచి హిట్ అందుకొని.. ప్రేక్షకుల మనసు దోచుకున్నాడు. ఇక ఈ మధ్యకాలంలో విజయ్ దేవరకొండ సినిమాలలో చాలా తక్కువగా కనిపిస్తున్నాడు. ఫ్యామిలీ మ్యాన్ సినిమా తర్వాత విజయ్ అసలు సినిమాలలో కనిపించలేదు. ఇదిలా ఉండగా.. విజయ్ ఇప్పటికే గౌతమ్ తిన్ననూరితో ప్రాజెక్ట్ చేస్తున్నాడు. ఇక ఎణ14 సినిమా రాహుల్ సంకృత్యాన్‌తో చేయనున్నాడు అని సమాచారం వచ్చిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా డైరెక్టర్ రాహుల్ సంకృత్యాన్, విజయ్ దేవరకొండతో చేయబోయే మూవీకి ఇప్పటికే హైప్ పెంచేశాడు. నేడు రిపబ్లిక్ డే సందర్భంగా ఈ సినిమా ప్రారంభానికి పూజ కార్యక్రమాలు చేశారు. సినిమా సెట్ వర్క్స్ కోసం మొదటి ఇటుకని కూడా పెట్టారు అంట. అయితే ఈ సినిమా కొత్త ప్రపంచాన్ని క్రియేట్ చేసేలా ఉంటుందని తెలుస్తోంది. ఈ సినిమా కోసం భారీ సెట్లు పెడుతున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. ఇంత వరకు ఇండియన్ స్క్రీన్ ఎవ్వరూ చెప్పని, చూపించని కథను, చరిత్రను డైరెక్టర్ రాహుల్ సంకృత్యాన్ తెరకెక్కిస్తున్నట్లు సమాచారం వస్తుంది. ఈ సినిమా హీరోయిన్ గా రష్మిక ను తీసుకుంటునట్లు తెలుస్తోంది. విజయ్ దేవరకొండ, రాహుల్ సంకృత్యాన్ కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. ఈ సినిమాకు బాలీవుడ్ ద్వయం అజయ్ అతుల్ సంగీతాన్ని అందిస్తున్నారు అంట. ఇక రౌడీ బాయ్ వరుస హిట్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకి రానున్నట్లు టాక్ వినిపిస్తుంది. అందరిలా మామూలు స్టోరీలతో రౌడీ బాయ్ రాదని.. అన్నీ డిఫరెంట్ మూవీస్ తోనే వస్తాదని అభిమానులు ఈ విషయాన్ని తెగ వైరల్ చేస్తున్నారు. ఇక రౌడీ హీరో ఈ సారి ఎన్ని హిట్ లు కోడతాడో చూడాలి.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక



# ఛేదనలో తడబడ్డ టీమిండియా




తొలిఅడుగు డెస్క్ : టీమిండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమీ టి20ల్లో పునరాగమనం చేసినా.. వరుణ్ చక్రవర్తి ఐదు వికెట్లతో అద్భుత ప్రదర్శనతో మెరిసినా.. మూడో టి20లో టీమిండియా పరాజయాన్ని చవిచూసింది. తొలి రెండు టి20ల్లో నెగ్గి ఐదు సిరీస్‌ను చేజిక్కించుకోవాలన్న టీమిండియా ఆశలపై ఇంగ్లండ్ నీళ్లు చల్లింది. మంగళవారం జరిగిన మూడో టి20లో టీమిండియా 26 పరుగుల తేడాతో అనూహ్య పరాజయాన్ని చవిచూసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌ను 171పరుగులకే పరిమితం చేసినా.. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో టీమిండియా నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 9వికెట్లు కోల్పోయి 145 పరుగులే చేయగల్గింది. ఛేదనలో భాగంగా టీమిండియా బ్యాటర్లు హార్దిక్(40), అభిషేక్(24) మినహా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. తొలి ఐదు వికెట్లను 85పరుగులకే కోల్పోయిన టీమిండియా ఆ తర్వాత రక్షణాత్మక ధోరణితో ఆడి ఓటమిపాలైంది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న టీమిండియా బౌలర్లు ఇంగ్లండ్ బ్యాటర్లను కట్టడి చేశారు. ఓపెనర్ డకెట్(51) అర్ధసెంచరీకి తోడు కెప్టెన్ బట్లర్(24), లివింగ్‌స్టోన్(43) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. 3వికెట్ల నష్టానికి 108పరుగులతో పటిష్టంగా ఉన్న ఇంగ్లండ్‌ను వరుణ్ చక్రవర్తి(5/24) అద్భుత బౌలింగ్‌తో కట్టడి చేశాడు. దీంతో ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 171 పరుగులు చేసింది. హార్దిక్ పాండ్యాకు రెండు, రవి బిష్ణోరు, అక్షర్ పటేల్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. దీంతో ఐదు టి20ల సిరీస్‌లో టీమిండియా 2-1తో ఆధిక్యతలో ఉండగా.. నాల్గో టి20 పూణే వేదికగా శుక్రవారం జరగనుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ వరుణ్ చక్రవర్తికి దక్కింది.

## ఖేల్‌రత్నకు జ్యోతి సురేఖ పేరును పరిగణనలోకి తీసుకోండి



తొలిఅడుగు డెస్క్ : మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డుకు ఆర్చరీ క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖ పేరును పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖకు ఆదేశిస్తూ.. హైకోర్టు తీర్పు చెప్పింది. 2023 ఏడాదికి బాడ్మింటన్ క్రీడాకారులు సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ చంద్రశేఖర్ శెట్టిలతో పాటు వెన్నం జ్యోతి సురేఖ పేరును కూడా పరిగణనలోకి తీసుకోవాలంది. ఆ అవార్డుకు ఎంపికైన వారి కంటే జ్యోతి సురేఖ ప్రతిభావంతురాలని పేర్కొంది. 2024 సంవత్సరం కూడా ముగిసినందున 2023 సంవత్సరం నాటి సెలక్షన్‌ను కొట్టేయడం సరికాదంది. తిరిగి దరఖాస్తు చేసుకోవాలని జ్యోతి సురేఖను ఒత్తిడి చేయొద్దని జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు తీర్పు చెప్పారు. గతేడాది జ్యోతి సురేఖ హైకోర్టులో వేసిన పిటిషన్‌పై తీర్పు వెలువరించారు. పాయింట్ల ప్రకారం చూసుకుంటే సురేఖకు 148.74 శాతం మార్కులు వస్తాయన్నారు. అవార్డుకు ఎంపికైన సాయిరాజ్, చిరాగ్ శెట్టీలకు 58.5 మార్కులే వచ్చాయన్నారు. ఎంపిక విధానానికి విరుద్ధంగా కమిటీ వ్యవహరించిందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో జ్యోతి సురేఖ అధిక మెడల్స్ సాధించినా ఆమె పేరును అవార్డుకు ఎంపిక చేయకపోవడం చెల్లదన్నారు.

## పాండ్యాపై మాజీ క్రికెటర్లు ఫైర్




తొలిఅడుగు ఇంగ్లండ్ : ఇంగ్లండ్ జట్టుతో జరిగిన మూడో టీ20లో హార్దిక్ పాండ్యా బ్యాటింగ్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పలువురు మాజీ క్రికెటర్లు పాండ్యా ఆట తీరుపై మండిపడుతున్నారు. టీ20లో ఆది నుంచే వేగంగా ఆడాల్సి ఉంటుందని.. కానీ, పాండ్యా మాత్రం బంతులను వృథా చేయడంపై పార్థివ్ పటేల్, ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మిడిల్ ఓవర్లలోనూ హార్దిక్.. దూకుడుగా ఆడకుండా నెమ్మదిగా బ్యాటింగ్ చేయడం టీమిండియాకు నష్టం జరిగేలా చేసిందన్నారు.ఓ వైపు జట్టు వికెట్లు కోల్పోతుండగా.. మరోవైపు రన్ రేట్ పెరుగిపోతున్నా.. మెయిన్ బ్యాటర్ గా క్రీజులో ఉన్న పాండ్యా ప్రత్యర్థులపై ఒత్తడి పెంచే విధంగా షాట్లు ఆడకుండా సింగిల్స్ కే పరిమితమయ్యాడని విమర్శించారు. తన ఇన్నింగ్స్ లో 35 బంతులు ఎదుర్కొన్న పాండ్యా.. కేవలం 40 పరుగులు మాత్రమే చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక, ధ్రువ్ జురెల్‌ను కూడా సరిగ్గా వినియోగించుకోవడం లేదని.. ఇప్పటికే తనేంటో నిరూపించుకున్న జురెల్ ను లోయర్ ఆర్డర్ లో బ్యాటింగ్ కు పంపడాన్ని మాజీలు తప్పుబడుతున్నారు. భారత బ్యాటింగ్ ఆర్డర్ సరిగా లేదని కెవిన్ పీటర్సన్ అన్నాడు. జురెల్ ను ఇంకాస్త ముందుగా బ్యాటింగ్ కు పంపించాల్సిందని పేర్కొన్నాడు. కాగా, మంగళవారం జరిగిన మూడో టీ20 మ్యాచ్ లో టీమిండియాపై ఇంగ్లండ్ 26 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లీష్ జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన టీమిండియా.. వరుసగా వికెట్లు చేజార్చుకుంది. ఓపెనర్ సంజు శాంసన్(03), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(14)లు మరోసారి విఫలమయ్యారు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ(24) ఉన్నంత సేపు దూకుడుగా ఆడాడు. ఆ తర్వాత ఎవరూ చెప్పుకోదగ్గ స్కోరు చేయలేకపోయారు. హార్దిక్(40) కీలక సమయంలో ఔటయ్యాడు.దీంతో భారత్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 145 పరుగులకే పరిమితమైంది.

## అతడే మా కొంప ముంచాడు:




తొలిఅడుగు మూడో టి20లో టీమిండియా ఓటమి చవి చూడడంతో హ్యాట్రిక్‌కు బ్రేక్ పడింది. మూడో టి20లో ఇంగ్లాండ్ జట్టు 26 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇంగ్లాండ్ స్పిన్నర్ అదిల్ రషీద్ నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసి ఒక వికెట్ తీసి 15 పరుగులు ఇచ్చాడు. ఈ సందర్భంగా కెప్టెన్ సూర్యకుమార్ స్పందించారు. రషిద్ అద్భుతంగా బౌలింగ్ చేయడంతోనే ఇంగ్లాండ్ గెలిచిందని సూర్యకుమార్ తెలిపాడు. తిలక్ వర్మను అదిల్ ఔట్ చేయడంతో మ్యాచ్ టర్న్ అయిందన్నారు. అతడు కనీసం స్ట్రైక్ రొటేట్ చేయనీయలేదని, ప్రపంచంలో అత్యుత్తమ బౌలర్‌గా కొనసాగుతున్నాడని ప్రశంసించారు. మ్యాచ్‌కు మంచు ప్రభావం ఎక్కువగా ఉంటుందని భావించామని, కానీ అలా జరగలేదన్నారు. హార్ధిక్ పాండ్యా, అక్షర్ పటేల్ క్రీజులో ఉన్నప్పుడు టీమిండియా చేతిలోనే మ్యాచ్ ఉందన్నారు. జట్టులోకి ఎక్కువ మంది స్పిన్నర్లు అందుకే తీసుకున్నామని, బౌలింగ్ పరంగా ఎలాంటి ఇబ్బంది లేదని, వరుణ్ చక్రవర్తి బౌలింగ్ బాగుందన్నారు. బ్యాటింగ్‌లో ఇంకా తాము మెరుగుపడాలని, ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకుంటామని సూర్యకుమార్ తెలిపాడు.